RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 23 అక్టోబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 406 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

# డిండికి నీటి తరలింపు ఆపండి

- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలమూరు నేతల విజ్ఞప్తి
- డిండి ప్రాజెక్టుకు పాలమూరు నుంచి నీటి తరలింపును ఆపాలని విజ్ఞప్తి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమైన మహబూబ్‌నగర్ నేతలు
- ప్రస్తుత విధానంతో పాలమూరు ఆయకట్టుకు నష్టం తప్పదని ఆందోళన
- ప్రత్యామ్నాయ మార్గంలో డిండికి నీరు సరఫరా చేయాలని సూచన
- అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామని మంత్రి హామీ

హైదరాబాద్

డిండి ప్రాజెక్టుకు పాలమూరు ప్రాంతం నుంచి నీటిని తరలించే ప్రతిపాదనను తక్షణమే విరమించుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమై వారు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ బృందంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీనియర్ నేత జానా రెడ్డితో పాటు పలువురు స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు. సుమారు గంటన్నర పాటు - మిగతా3లో





## 2030 నాటికీ కాంగ్రెస్ గెలవలేదు

- కేజ్రీవాల్‌కు పంజాబ్‌లో పతనం తప్పదు
- దేశంలో కాంగ్రెస్ అనుసరిస్తున్న ప్రతికూల రాజకీయాల కారణంగా ఆ పార్టీ 2030 నాటికీ ఎన్నికల్లో విజయం సాధించదు
- త్వరలో పంజాబ్‌లో జరిగే ఎన్నికల్లో ఆప్‌ప్రభుత్వాన్ని ప్రజలు తగిన సమాధానం ఇస్తారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

## బీసీలకు న్యాయం చేయడమే

# ప్రభుత్వ లక్ష్యం

- పండుగ సాయన్న పోరాటం ఎందరికో ఆదర్శం
- ట్యాంక్‌బండ్‌పై పండుగ సాయన్న, దొడ్డి కొమురయ్య విగ్రహాల ఏర్పాటు
- ముదిరాజ్ బిడ్డలకు మరిన్ని రాజకీయ అవకాశాలు..
- కులగణనతో దేశానికి ఆదర్శంగా నిలిచాం
- ఎస్సీ వర్గీకరణతో సామాజిక న్యాయానికి ముందడుగు
- 3.48 కోట్ల మంది పేదలకు సన్నబియ్యం పంపిణీ
- ముదిరాజ్‌లకు సంపూర్ణ న్యాయం చేస్తాం
- పండుగ సాయన్న పోరాట స్ఫూర్తిని భావితరాలకు చాటాలి



హైదరాబాద్

భూస్వాములు, జమిందార్ల దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, పేదల పక్షాన నిలిచిన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. తన పోరాటంతో ఎందరికో ఆదర్శంగా నిలిచిన పండుగ సాయన్నకు చరిత్రలో సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ప్రకటించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. పండుగ సాయన్న తన కాలంలో దొరలు, భూస్వాములు ఆక్రమించిన భూములను పేదలకు దక్కేలా పోరాటం చేశారని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. సమాజంలోని - మిగతా3లో

## మోదీ నా ఫ్రెండ్ అని చెప్పుకోవడం గర్వంగా ఉంది

- ప్రధాని నరేంద్ర మోదీపై పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ప్రసంశల జల్లు
- ఆయన తన స్నేహితుడని చెప్పుకోడవం గర్వంగా ఉందని తెలిపారు.
- వాణిజ్యం, రక్షణ, సాంకేతికత సహా కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించడమే లక్ష్యంగా ఇరువురు నేతలు చర్చలు
- భారత్ వంటి శక్తివంతమైన దేశానికి నాయకత్వం వహిస్తున్న మోదీని నా స్నేహితుడిగా పిలుచకోవడం గర్వకారణం





## ఈ పాపంలో ఎందుకు భాగమయ్యారు

- విరాళాల చోరీపై మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ ఆరోపణలు
- రామాలయ విరాళాల చోరీ జరిగి ఇన్ని రోజులు గడిచినా ఆ విషయంపై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు
- కోట్ల మందినుంచి సేకరించిన వేలకోట్ల రూపాయల విరాళాలు లూటీ అయ్యాయి
- కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్
- విచారణ నివేదికను ఎందుకు బహిర్గతం చేయలేదు




## టీడీఆర్ లావాదేవీల్లో మోసాలకు చెక్

- టీడీఆర్ పోర్టల్‌లో ఆధార్ అథెంటికేషన్..
- టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం ఆమోదం
- మోసాలు, డూప్లికేట్ రిజిస్ట్రేషన్ల నివారణే ప్రధాన లక్ష్యమని వెల్లడి
- ఆస్తి యజమానులు, బిల్డర్లు, డెవలపర్లకు వర్తించనున్న కొత్త విధానం
- ఆధార్ వినియోగం స్వచ్ఛందం, ప్రత్యామ్నాయ గుర్తింపు పత్రాలకు అనుమతి




హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్) ప్రక్రియను మరింత పారదర్శకంగా, సురక్షితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీడీఆర్ ఆన్‌లైన్ పోర్టల్‌లో ఆధార్ ఆధారిత అథెంటికేషన్ సదుపాయాన్ని ప్రవేశపెడుతూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. లావాదేవీల్లో మోసాలు, నకిలీ రిజిస్ట్రేషన్లు, అనధికారిక లాగిన్‌లను అరికట్టడంతో పాటు రికార్డుల కచ్చితత్వాన్ని పెంచడం ఈ విధానం ప్రధాన లక్ష్యం. కొత్త విధానం - మిగతా3లో



## మచ్చర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేయండి

- ప్రధాని మోదీకి నెతన్యాహు ఆహ్వానం
- ప్రధాని మోదీతో ఫోన్‌లో ఇజ్రాయెల్ ప్రధాని మాట్లాడారు
- కెప్టెన్ స్మిత్ మచ్చర్‌తో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో జ్యోతిని వెలిగించాలని కోరారు.

## ఆర్థిక సంక్షోభంలో అండగా నిలిచారు

- భారత్‌కు శ్రీలంక మంత్రి ధన్యవాదాలు
- ఆర్థిక సంక్షోభంలో ఆదుకున్న భారత్‌కు శ్రీలంక మంత్రి కృతజ్ఞతలు
- 2022 నాటి కష్టాల నుంచి పూర్తిగా బయటపడ్డామని వెల్లడి
- భవిష్యత్తులో రుణాల చెల్లింపుపై ఎలాంటి రిస్క్ లేదని ధీమా
- వృద్ధి కోసం 1990ల నాటి భారత సంస్కరణలను ఆదర్శంగా తీసుకుంటామని ప్రకటన
- నిలిచిపోయిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను తిరిగి ప్రారంభిస్తున్నామని వెల్లడి



మహాన్ న్యూస్

# గౌరవ పెద్దలు మాజీ గవర్నర్ బీసీల ఆరాధ్య దైవం బండారు దత్తన్న గారిని వారి స్వగృహంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపిన కర్నాటి

ఈరోజు విజయదశమి సందర్భంగా మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రివర్యులు మాజీ పార్లమెంట్ సభ్యులు సికింద్రాబాద్ నియోజకవర్గం పెద్దలు బీసీల ఆరాధ్య దైవము ప్రతి సంవత్సరం అందరినీ ఏకం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను సబ్బండ వర్గాలను ఏకము చేస్తూ అందరిని ఒకే వేదికపై తీసుకువస్తూ అందరికీ అన్నగారు చాలా సంవత్సరముల నుండి దసరా పండగ తర్వాత అలై బలై కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అన్ని పార్టీల రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా రాష్ట్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు ప్రస్తుత పార్లమెంటు సభ్యులు మరియు రాజ్యసభ సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యులు ప్రస్తుతం తెలంగాణ యువ ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారు వారితో పాటు వారి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం రేపటి అలై బలై కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు అందరూ పాల్గొంటున్నారని తెలిసి సంతోషిస్తూ మీ కర్నాటి ఈరోజు దత్తన్న గారిని వారి స్వగృహంలో కలిసిన కర్నాటి అన్నగారి ఆశీర్వాదాలు పొంది అన్నగారికి పోచంపల్లి ఇక్కత్ శాలువాతో అనగా మా మా పద్మశాలి ముద్దుబిడ్డలు వారి చేతులతో నేసిన శాలువాను అన్నగారికి బహూకరించి అన్న గారి ఆశీర్వాదాలు పొంది అన్నగారికి జమ్మి ఆకు అనగా బంగారము ఇచ్చి అన్నగారికి పాదాభివందనాలు చేసిన కర్నాటి మనోహర్ మరియు అన్నగారు రేపు అనగా, 22,10,2026, రోజున ఎగ్జిబిషన్ రౌండులో ప్రతి సంవత్సరం జరుగు అలై బలై కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం తో పాటు యావత్ భారతదేశం నుండి అన్ని రాష్ట్రాల నుండి వివిధ పార్టీల రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా ప్రతి సంవత్సరం పాల్గొని అన్నగారిని సంతోషపరుస్తూ ఈరోజు అన్నగారు నాతో చెప్పిన విషయం నేను మీ అందరితో పాలుపంచుకుంటున్నాను మరి అలై బలై కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యులు శాసనమండలి సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు మాజీ శాసన మండలి సభ్యులు పార్లమెంటు సభ్యులు మాజీ పార్లమెంటు సభ్యులు రాజ్యసభ సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యులు దత్తన్న గారి అభిమానులు బీసీ నాయకులు బీసీ మహిళా నాయకులు బిసి అన్న తమ్ముళ్లు బీసీ యువతీ యువకులు బిసి మేధావులు బీసీ ఉద్యమకారులు బిసి కవులు కళాకారులు మరి సబ్బండ వర్ణాల ప్రజానీకం అన్నగారి అభిమానులు అందరు పాల్గొని ఆ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా జరపాలని కోరుకుంటూ దత్తన్న గారి అభిమాని కర్నాటి మనోహర్ మరియు రేపు జరగబోయే అలై బలై కార్యక్రమంలో యావత్తు తెలంగాణ రాష్ట్రం నుండి డోలు కళాకారులు డప్పు కళాకారులు గోండు కళాకారులు లంబాడి కళాకారులు గుస్సాడీ కళాకారులు మరియు ఒగ్గు కళాకారులు యాదవ కళాకారులు డక్కలి కళాకారులు బైండ్ల కళాకారులు వివిధ రకాల కళాకారులు యావత్తు మన తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల నుండి అందరూ కళాకారులు పాల్గొంటున్నారని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు అన్నగారు తెలంగాణ వంటకాలు అనగా బోటి కూర కాళ్ళ కూర తలకాయ కూర రకరకాల నాన్ వెజ్ వంటలు సుమారు 150 రకాల వంటలు వండిస్తూ అన్నగారి కార్యక్రమంలో మనందరం పాల్గొని అన్నగారికి మద్దతు ప్రకటిస్తూ అన్నగారిని సంతోషపరుస్తూ అన్న గారితో అలై బలై తీసుకొని అన్నగారి కూతురు అలైబలై నిర్వాహకురాలు అలైబలై చైర్ పర్సన్ బండారు విజయలక్ష్మి గారికి మనందరం మద్దతు ప్రకటించి విజయలక్ష్మి గారిని రాబోయే రోజులలో కాబోయే బీసీ మహిళ శాసన సభ్యురాలిగా శాసనమండలి సభ్యురాలిగా మరియు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఒక బీసీ మహిళ మంత్రిగా చూడాలని కోరుకుంటూ యావత్తు బిసి సమాజం ఎదురు చూస్తున్నారు ఈరోజు అన్నగారి స్వగృహంలో అనగా అన్నగారి ఆశీర్వాదాలు పొంది అన్నగారు రేపటి అలై



బలై కార్యక్రమంలో మీరందరూ పాల్గొనండి మీతో పాటు మీ స్నేహితులు మీ బంధువులు మీ గ్రామీణ ప్రాంత సర్పంచులు ఉప సర్పంచులు మరియు గ్రామపంచాయతీ సభ్యులు అందరూ పాల్గొని ఈ అలై బలై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నగారు నాతో స్వయంగా చెప్పిన మాటలు నేను మీ అందరితో పాలుపంచుకుంటున్నాను అన్నగారి అభిమానిగా బీసీ నాయకుడిగా మహేశ్వరం వాసిగా కర్నాటి మనోహర్ మహేశ్వరం అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి

## చంద్రారెడ్డి'ని కలిసిన మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు



**అక్టోబర్ 22ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** దసరా పండుగను పురస్కరించుకొని బొల్లారం డివిజన్'కు చెందిన "మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు" గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంద్రారెడ్డి గారిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రమీల-చంద్రారెడ్డి గారి దంపతులను ఘనంగా సన్మానించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో విజయదశమి కొత్త వెలుగులు నింపాలని ఈ సందర్భంగా చంద్రారెడ్డి గారు ఆకాంక్షించారు. సేవా సమితి ద్వారా చేపట్టే ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ప్రత్యూష-ప్రవీణ్ రెడ్డి దంపతులు, స్థానిక నాయకులు దీనానాద్ గారు, అబ్దుల్ బషీర్ గారు, మా అంబి మహిళా సేవా సమితి సభ్యులు దుర్గవతి దేవి గారు, పరంశీల దేవి గారు, ప్రమీల గారు, అనిత గారు, ఆశాదేవి గారు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీజి విఠల్ రెడ్డి గారు.



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** తేదీ :22-10-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. కుబీర్ మండలంలోని దొడర్నా పాట గ్రామంలో గౌరవ రాథోడ్ బాలు గారి ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ శాసనసభ్యులు గారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు గృహ నిర్మాణ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గోనెల కళ్యాణ్ ,వైస్ చైర్మన్ షైక్ అహ్మద్, ఉప సర్పంచ్ మాజీ జడ్పీటీసీ శంకర్ చౌహన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి దొడర్న సర్పంచ్ బిక్కు, కుబీర్ సర్పంచ్ సాయినాథ్, మాజీ-ూవీజ వైస్ చైర్మన్ దిగంబర్ పటిల్, మాజీ సర్పంచ్ విజయ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ సూదిరాజన్న, మల్లేష్ యాదవ్, డాక్టర్ పెంటజీ, మాజీ సర్పంచ్ దత్తు గౌడ్, సాహెబ్ రావు పటిల్, బక్కన్న,మైనారిటీ నాయకులు రావుఫ్, అల్కె దత్తు,సాయినాథ్ తదితరులు ఉన్నారు.

## దసరా పండుగ సందర్భంగా శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి గారితో కలిసి మాజీ మంత్రి హరీష్ రావు గారిని కలిసిన మాద్రి పృథ్వీరాజ్ గారు.

**అక్టోబర్ 22 ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** విజయదశమి దసరా పండుగను పురస్కరించుకుని తెలంగాణ మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట శాసనసభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు గారిని పటాన్చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారితో కలిసి మాద్రి పృథ్వీరాజ్ గారు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా



పండుగ సందర్భంగా పెద్దలను కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం మన సంప్రదాయంలో ఒక గొప్ప ఆచారం. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పెద్దల ఆశీస్సులు, ఆప్యాయతలు, సంప్రదాయాల పరిరక్షణతో పండుగల స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సందేశంతో ఈ దసరా వేడుకలను ఆనందంగా జరుపుకోవడం జరిగింది అని పృథ్వీరాజ్ గారు అన్నారు.

## పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి సమావేశానికి ముఖ్య అతిథులు మంత్రివర్యులు శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.

**మహాను న్యూస్ అక్టోబర్ 22 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** శంషాబాద్:.. హైదరాబాద్- రంగారెడ్డి- - మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సనహాక సమావేశం గురువారం శంషాబాద్ సమీపంలోని మల్లికా కాన్వెన్షన్ లో



ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సామ రామ్మోహన్ రెడ్డి నీ ప్రకటించిన సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పట్టభద్రుల మద్దతు కూడగట్టి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.. నవంబర్ ఆరవ తేదీ ఓటర్ నమోదుకు చివరి తేదీ అని ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చేసుకోవాలని సూచించారు. మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం ప్రతి నాయకుడు కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని కోరారు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో పట్టభద్రుల ఓటర్ నమోదు కోసము తన కార్యాలయంలో ఎన్ రోల్ మెంట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు అర్హులైన అర్హులు అయిన పట్టబద్రులు తమ పేర్లను ఓటర్ జాబితాలో నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు విస్తృతంగా అవగాహన కల్పించాలని చూపించారు అదేవిధంగా పార్టీ అభ్యర్థి గెలుపుకు కుత్బుల్లాపూర్ నుంచి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని శ్రీశైలం గౌడ్ స్పష్టం చేశారు ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మల్లారెడ్డి రంగారెడ్డి, మనోహర్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి పార్లమెంటు సభ్యులు మల్లు రవి మాజీ ఎంపీ మధుయాసిక్ గౌడు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు పారిజాత నర్సింహారెడ్డి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రష్ యాదవ్ పార్టీ ఇన్చార్జులు కార్పొరేషన్ చైర్మన్లు ఎన్ఎస్ యు ఐ, .. ఐ ఎన్ టి యు సి మహిళా కాంగ్రెస్ నాయకులు వివిధ స్థాయిల నాయకులు కాంగ్రెస్ పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## తానూరు లో పండుగ సాయన్న జయంతి



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం అక్టోబర్ 22** నిర్మల్ జిల్లా తానూరు మండలం తానూరు గ్రామంలో ఈ రోజు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన ముదిరాజ్ సంఘశీ సభ్యులు. ఈ సందర్భంగా పండుగ సాయన్న గారి వీరత్వం, ధైర్యసాహసాలు, ప్రజల కోసం చేసిన పోరాటం గురించి వివరించడం జరిగింది. తానూర్ గ్రామ యువత పండుగ సాయన్న గారి స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ధైర్యం, సేవాభావం, ఐక్యతతో ముందుకు సాగాలని దిశానిర్దేశం చేయడం జరిగింది.

## మాజీ మంత్రి హరీశ్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్: 22** హైదరాబాద్‌లో మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కు దసరా సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జమ్మి ఆకులు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించుకుని, ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు పరస్పరం తెలియజేసుకున్నారు... దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షించారు... కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు , ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు కార్యకర్తలు ఉన్నారు.

## పోతిరెడ్డిపల్లిలో అంగరంగ వైభవంగా దసరా సంబరాలు

**అక్టోబర్ 20 ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి. 9966132767** గ్రామం :పోతిరెడ్డిపల్లి మండలం:అందోల్ డిస్టిక్ :సంగారెడ్డి, పోతిరెడ్డిపల్లి: గ్రామంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దసరా సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పండుగ సందర్భంగా గ్రామంలో సందడి నెలకొనగా, ప్రజలు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా వేడుకల్లో పాల్గొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే



విజయదశమి పండుగను గ్రామస్థులు సంప్రదాయబద్ధంగా జరుపుకోవడంతో గ్రామమంతా పండుగ శోభ సంతరించుకుంది. భక్తి, ఐకమత్యం, సాంప్రదాయాల సమ్మేళనంగా దసరా వేడుకలు ఉత్సాహంగా సాగాయి.

## సీసో ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) అభిషేక్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని దాతృత్వ కార్యక్రమంలో భాగంగా రెండు సేవా సంస్థలకు మొత్తం రూ. 16,000 విరాళంగా అందించారు.

ఎల్.బి. నగర్, హైదరాబాద్: పావై ఫౌండేషన్‌కు రూ. 10,500, అమేజింగ్ లైట్ గ్రేస్ మినిస్ట్రీస్‌కు రూ. 5,500 విరాళంగా అందించారు. హైదరాబాద్‌లోని ఎల్.బి. నగర్ సమీపంలోని చింతలకుంట అశోక స్క్వేర్ అపార్ట్‌మెంట్స్‌లో ఈ కార్యక్రమం జరిగింది. తన జన్మదినాన్ని కేవలం వ్యక్తిగత వేడుకగా కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ద్వారా అభిషేక్ తన దాతృత్వ భావనను చాటుకున్నారు. ప్రత్యేక సందర్భాల్లో అవసరమైన వారికి సహాయం చేయడం, సేవా సంస్థలకు అండగా నిలవడం ద్వారా




సమాజంలో మానవత్వం, దయ, సహకార భావనలను పెంపొందించవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమం అందించింది. సీసో ఫౌండేషన్ ఎండీ అభిషేక్ చేపట్టిన ఈ విరాళ కార్యక్రమం సామాజిక బాధ్యతకు, సేవాభావానికి ప్రతీకగా నిలిచింది. పుట్టినరోజు వంటి సంతోషకరమైన సందర్భాలను ఇతరులకు సహాయం చేయడానికి ఉపయోగించుకోవడం ద్వారా సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడవచ్చని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తినిస్తూ, దాతృత్వం మరియు మానవతా విలువలను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

మహాన్ న్యూస్

# అశ్వ కుల్లా ఖాన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

అశ్వకుల్ల ఖాన్ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళు లర్పిస్తున్న శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 అక్టోబర్ 1900 మరణము 19 డిసెంబర్ 1927 భారతీయ స్వతంత్ర సమరయోధులు నా మాతృభూమిని ఆంగ్లేయుల శృంగాలల నుంచి విముక్తి చేయాలనుకున్నాను నా త్యాగం వృధా కాదు మరెందరు త్యాగధనులకు స్ఫూర్తినిస్తుంది నా హిందుస్థాన్ స్వేచ్ఛ వాయువులు పిలుస్తోంది చాలా త్వరగా బానిస సంకెళ్లు తెగిపోవుతాయి దేశంలోని ఏడు కోట్ల ముస్లింలలో దేశ స్వాతంత్రం కోసం పోలికంబాన్ని ఎక్కబోతున్నట్లు మొట్టమొదటి అదృష్టవంతుడిగా గర్వపడుతున్నాను అంటూ అశోకుల్లా ఖాన్ ఉరితాడును ముద్దాడి మెడలో తానే వేసుకున్నాడు నా దేశ సోదరులారా మీరు మొదట భారతీయులు ఆ తర్వాతే వివిధ మతాలవారు మీరే మతం వారైనప్పటికీ పరస్పరం కులహించుకోకండి ఐక్యమత్యంతో ఆంగ్లేయుల ను ఎదిరించండి దేశ విముక్తి మన లక్ష్యం కావాలి అశ్వతుల్లా ఖాన్ భారతమాత స్వేచ్ఛ కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ రాజ్ గురు సుకుదేవ్ ల కంటే నాలుగు సంవత్సరాల ముందు ఉరిశిక్ష పడిన దేశభక్తులు అశ్వకుల్ల ఖాన్ బాల్యము అశ్వకుల్లః ఉత్తర్ ప్రదేశ్ లోని షాజహాన్ పూర్ లో ఫకీరుద్దీన్ రహిమాన్ దంపతులకు 22 అక్టోబర్ 1900 రోజున జన్మించినాడు ఈయన తండ్రి ఫకీర్ కుర్ రెహమాన్ పోలీస్ శాఖలు పనిచేసేవాడు తల్లి పేరు మజారుని దంపతులకు ఆరుగురు సంతానంలో చివరివాడు మహాత్మా గాంధీ సహాయ నిరోధక ఉద్యమంలో ప్రారంభించినప్పుడు అశ్వకుల్ల పాఠశాలలో చదువుతున్నాడు సహాయ నిరాకరణ ఉద్యమము మహాత్మా గాంధీ చౌరి చౌర ఉదంతం తర్వాత సహాయ నిరాక ఉద్యమంలో నిలిపివేయాలంతో అనేకమంది భారతీయ యువకులు నిరాశ చెందాడు అలాంటి యువకులలో అశ్వక్ ఒకడు ఈయన భారతదేశాన్ని వీలైనంత త్వరగా పరాయి పాలకుల నుండి వి ముక్తిని చేయాలన్న తపనతో అతివాద ఉద్యమకారులతో చేరాడు ఈ సమయంలోనే ఈయనకు షాజహాన్ పూర్ కు చెందిన ప్రముఖ ఉద్యమకారుడు రాంప్రసాద్ బిస్మిల్ తో పరిచయం ఏర్పడింది రాంప్రసాద్ బిస్మిల్ తో స్నేహం హిందూ మొత్తం గొప్పతనం గురించి ఇతర మతస్తులకు బోధించడానికి వెనుకాడని ఆర్య సమాసభ్యుడైన రామ్ ప్రసాద్ బిస్మిల్ తో సాంప్రదాయ ముస్లిం మతస్తులైన అశ్వతుల్లా ఖాన్ స్నేహం కొంత విభిన్నమైనది అయినా వారిద్దరి సమిష్టి లక్ష్యం ఒకటి భారత స్వాతంత్రం దీనితో ఇద్దరు మంచి మిత్రులయ్యారు ఇద్దరు ఒకేరోజు కాకపోతే వేరువేరు జైలులో భారత దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు అర్పించినాడు మరణములా ఖాన్ 19 డిసెంబర్ 19 27 రోజున ఉరితాడు షాజహాన్ పూర్ లోని ఈయన సమాధి ఎప్పుడు ఒక స్మారక స్థలమైనది కొందరు చారిత్రకారులు అశ్వాకుల్లా ఖాన్ దేశద్రోహ నేరముపై ఉరి తీయబడిన తొలి ముస్లిం అని భావిస్తారు ఈయన దేశానికి తన చివరి సందేశంలో నా దేశ స్వాతంత్రం కోసం ఉరి కంభం ఎక్కిన పదమా ముస్లిం నైనా అందుకు నేను గర్వపడుతున్నాను అని రాశాడు ఓ నా మాతృదేశమా సదా నీకు సేవ చేస్తూనే ఉంటాను ఉరిశిక్ష పడిన జన్మకి 5 విధించిన బేడీలు దరువుతో నీ నామ స్వరము చేస్తూనే ఉంటాను హే మాతృభూమి తెరిసేవా కియా కరుంగ ఫామ్సీ మిలే ముజే హో యా హో జన్మ ఖైదు మేరీ బేడి బజార్ బజార్ తేరా భజన్ చివరి మాటలు అశ్వాకుల్లా ఖాన్ ఈయన సహచరుడు చేసిన పనులను 2006లో విడుదలైన రంగదేవ ప్రశాంతి అను హిందీ సినిమాలో చిత్రీకరించినారు ఈ చిత్రంలో అశ్వాకుల్లా ఖాన్ పాత్రను కునాల్ప్వార్ కపూర్ పాత్ర పోషించినాడు ఈరోజు అశ్వాకుల ఖాన్ గారి




జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

# కొమరం భీమ్ గారి జయంతి సందర్భంగా అభినందనలు ఘన నివాళులర్పిస్తుంది కర్నాటి మనోహర్

కొమరం భీం గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివారణ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 22 అక్టోబర్ 1901 రోజున మరణము 27 అక్టోబర్ 1940 తెలంగాణ విముక్తి కోసం అసఫ్జాహీ రాజా వాసానికి వ్యతిరేకంగా పోరాడిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన గిరిజన ఉద్యమ నాయకుడు ఇతను అదిలాబాద్ అడవులలో గుండు కుటుంబంలో జన్మించినాడు గిరిజన గుండు తెగకు చెందిన కొమరం చిన్ను సోంభాయి దంపతులకు ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో 1901 సంవత్సరంలో జన్మించినాడు 15 ఏళ్ల వయసులో అటవీ శాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా కొమరం కుటుంబం కరిమిర ప్రాంతంలోని సరదా పూర్కు వలస వెళ్లింది కొమరం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా గొరిల్లా శైలిలో పోరాడినాడు ఇతను అడవిని జీవనుపాటిగా చేసుకొని అన్ని రకాల నిజాం అధికారాలను అనగా న్యాయస్థానాలను చట్టాలు తోసిపిచ్చినాడు అతను నిజం నవాబ్ సైనికులకు వ్యతిరేకంగా ఆయుధాలు తీసుకున్నాడు పశువుల కాపర్లపై విధించిన సుంకానికి వ్యతిరేకంగా తమ భూమిలో తమదే అధికారం అని జంగిల్ జమీన్ భూమి అడవి నీరు మాదే అనే నినాదంతో ఉద్యమించి వీరమరణం పొందినాడు జననము కొమరం భీమ్ 22 అక్టోబర్ 1901 సంకీపల్లి గ్రామం ఆసిఫాబాద్ మండలం అదిలాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రం భారతదేశం మరణము 27 అక్టోబర్ 1940 జూడే అడవులు ఇతర పేర్లు కొమరం భీమ్ గుండు బెబ్బులి ప్రసిద్ధి ప్రత్యేకమైన ఆదివాసి రాజ్యం కోసం స్వపరిపాలన కోసం ఆదివాసి హక్కుల కోసం ఆ సబ్జాహి రాజవంశంకు వ్యతిరేకంగా పోరాడిన ఓ గొప్ప ఆదివాసి నాయకుడు తండ్రి చిన్ను తల్లి సోను భాయ్ బాల్యం కొముురం భీమ్ గిరిజన భూమి చెందిన కొమరం చిన్ను సోమవాయి దంపతులకు 1901 సంవత్సరంలో హైదరాబాద్ జిల్లా ఆసిఫాబాద్ తాలూకాలోని సంకేపల్లి గ్రామంలో జన్మించినాడు ఉద్యమ జీవితం భారత దేశంలో ఆదివాసీల హక్కుల కోసం జరిగిన పోరాటాలు చారిత్రాత్మకమైనవి ఆదివాసీలపై నిజాం నవాబు సాగించిన దోపిడి దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ విరోచితంగా పోరాడి ప్రాణాలను పెంచిన కొమరం భీం జంగల్ జమీన్ నినాదానికి ప్రత్యేకగా నిలిచిపోయాడు సహజీవనం సాగించే ఆదివాసి ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయంలో భాగవని నినదిస్తూ 1928 నుండి 1940 వరకు రణభేరి మోగించిన కొమరం భీం నైజాం సర్కార్ గుండెల్లో సింహాసనం గా మారిన పోరాటయోధుడు కొమరం భీమ్ కుటుంబం 17న వయసులో అటవీశాఖ సిబ్బంది జరిపిన దాడిలో తండ్రి మరణించగా ఇరమరి ప్రాంతంలోని సరదా పూర్కు వలస వెళ్లింది అక్కడ వాళ్ళ సాగు చేసుకుంటున్న భూమిని సిద్ధికి అనే జమీందారు ఆక్రమించుకోవడంతో ఆవేశం పట్టలేని భీమ్ అతన్ని హతమార్చి అస్సాం వెళ్లిపోయినాడు అక్కడ ఇదేదో ఫోటో కాఫీ చేయకు తోటలో పనిచేస్తూ గడిపిన మీన్ తిరిగి తిరుమల గ్రామానికి చేరుకున్నాడు నిజాం నవాబు పశువుల కాపరులపై విధించిన సుల్తానికి వ్యతిరేకంగా గిరిజనులను ఒక్కదాటిపై నడిపించిన బుద్ధి మంచినాడు ఆసిఫాబాద్ పరిసర ప్రాంతాలు జోడెడ్ ఘాట్ బుట్టలు కేంద్రంగా నిజాం నవాబుపై గెరిల్లా పోరాటాన్ని కొనసాగించి కుడి భుజంగా కొమరం సూరు కూడా ఉద్యమంలో పాల్గొన్నారు ఎడమ రాము కూడా బీంకు సహచరునిగా ఉన్నాడు ఉర్దూ పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో నిజాం సైన్యం 27 అక్టోబర్ 1940 రోజున జూడే ఘాట్ అడవుల్లోని కొమరం భీమ్ స్థావరాన్ని ముట్టడించి బీర్ని హతమార్చినారు నిజాం సైన్యం మీద అటవీ సిబ్బంది పైన కొమరం కొదమ సింహంలా గర్జించినాడు ఉర్దూ పటేల్ అనే నమ్మకద్రోహి ఇచ్చిన సమాచారంతో అర్ధరాత్రి కొమరం భీమ్ స్థావరాలను సైన్యం చుట్టుముట్టలా జూడే ఘాట్ అడవుల్లో 27 అక్టోబర్ 1940 రోజున అంటే ఆదివాసీలు పవిత్రంగా భావించే ఆశ్రయుజ శుద్ధ పౌర్ణమి రోజున కొమరం భీమ్ వీర మరణం పొందినాడు అప్పటినుండి ఆ తిథి రోజులే కొముురం భీమ్ వర్ధంతి జరుపుకోవడం ఆదివాసీల ఆనవాయితీ ఆదివాసి ఆత్మగౌరవ ప్రతీక కొమరం భీమ్ స్వయం పాలన ఆస్తిక్ తో ఉద్యమాల వేగుచుక్క భీమ్ పోరాట ప్రాంతాన్ని చివరకు సరైన మార్గమని తన జాతి ప్రజలను విముక్తి చేస్తుందని అక్షరాల నమ్మిన ఆదివాసి పోరాటయోధుడు ఆదిలాబాద్ గ్రామంలో భీం పోరాటం జరిగి నేటికీ 72 ఏళ్లు పూర్తి కావస్తున్నది ఇప్పుడు ఒక ప్రత్యేక సందర్భంలో భీమ్ వర్ధంతిని ఆదివాసి సమాచారం జరుపుకుంటున్నాయి స్వయం పాలన కోసం తెలంగాణ ప్రజలు అలుపు ఎదగకుండా ఉద్యమిస్తున్న సందర్భంగా నేడు ఉన్నది స్వయం పాలన కోసం ఉద్యమిస్తున్న ఆదివాసి సమాజాలను క్రూరంగా అణచివేస్తున్న ప్రభుత్వాలు కండ ముందు కనపడుతున్నాయి దేశంలో తమ హక్కుల సాధన కోసం ఆదివాసి సమాజంలో ఉద్యమించిన సందర్భాలు అనేకం ఉన్నాయి బ్రిటిష్ చట్టాలు వ్యతిరేకంగా బిర్సాముండా సంతాన్ను తిరుగుబాటు చేసినారు జంగం జమీన్ కోసం సాయుధ పోరాటం చేసినారు తమపై సాగుతున్న అన్ని రకాల దోపిడి క్రీడలను ఎదిరించినాడు చరిత పుటను అనేక సార్లు ఓటరు చెందిన తమ జీవితమే యుద్ధమైన చోట తమ అస్తిత్వం కోసం అలుపెరుగని పోరాటం నేటికీ చేస్తున్నారు ఆదివాసి రక్షణ చట్టం, 1/70, చట్టాన్ని అమలు పరచడం లేదు అన్య సిద్ధాంతం అవుతున్న అడవులను భూములను పట్టించుకోదు తెగకు సంబంధించిన ప్రధాన్ తోటి మన్నే కొరియా కులం తెరలు కాకుండా నా యొక్క కోడ్ అండ్ ఇతర ఆదివాసి తెగలు ఆదిలాబాద్లో నివసిస్తున్నారు ఇప్పుడు వీరి మనుగడ ప్రశ్నార్థకరంగా మారింది 1975 పూర్వం వలస బంజారాలో జనాభా కేవలం 15 వేయులు అని హనుమాన్ డార్క్ స్పష్టం చేసింది ఇప్పుడు వీరి జనాభా 10వ తరగతి ఉంది వలస వచ్చిన వాళ్ళు ప్రజాప్రతినిధుల్లో ఇవ్వడంతో మీరు కష్టాలు రెట్టింపు అయ్యాయి ఆదిమా సమాజం వీరి వల్ల రక్షణలను కోల్పోతున్నది ఇలాంటి పరిస్థితిలో ఆదివాసీల మనలో కూడా కష్టమేనని ఆదివాసీ నాయకులు మదన పడుతున్నారు ఆదివాసుల రక్షణ ప్రభుత్వానికి అయినప్పటికీ నిర్లక్ష్యం ధోరణితో వ్యవహరిస్తున్న ప్రభుత్వాల వైఖరిలో మార్పు రావడం లేదు ఏటా విష




జ్వరాలతో ప్రాణాలు కోల్పోతున్న ఆదివాసీలకు కనీస వైద్య సౌకర్యాలు అందడం లేదు ప్రతియట 200 నుండి 300 వరకు మలేరియా మరణాలు సంభవిస్తున్నాయి పోషక ఆహారాలు లేమితో మరణిస్తున్న పిల్లల సంగతి లెక్కలేదు కొమరం భీమ్ పోరాటం చేసిన ప్రాంతంలో జోడేఘాట్ నేటికీ తాగడానికి నీళ్లు లేవు. సరైన సదుపాయాలు లేకపోవడంతో ఆదివాసి సమాచారం జీవన ప్రమాణాలు జీవిస్తున్నాయి భీం పోరాటం జరిగి 70 ఏళ్లు అవుతున్న ఆ పోరాట స్ఫూర్తి నేటికి ఉంది అది మరో ఇంద్ర పోరాట రూపంగా బిల్లు బకకముందే ప్రభుత్వాలు మరో అనురాధ మనపై మేల్కొనాలి అస్తిత్వ ఉద్యమాలు కొనసాగుతున్న నేటి కరుణంలో నైటీలు వాటిలోనే ఆత్మగౌరవం సపరిపాలన పునాదులుగా కొమరం భీమ్ సాయిగా తిరుగుబాటు చేసినాడు అతని ముందు చూపు వివిధ ఉద్యమాలకు ప్రేరణగా పిలుస్తున్నది బాబీ జూరి లోతుల్లో 12 పూడేలపై రాజ్యాధికారం కోసం తుడుము మోగించిన కొమరం భీమ్ వారసత్వం నేటికీ దండకారణంలో కొనసాగుతున్నది కొమరం భీమ్ విగ్రహం 17 డిసెంబర్ 2009వ రోజున హైదరాబాదులో కొమరం భీం విగ్రహం నెలకొల్పుటకు ప్రభుత్వం ప్రకటించింది ఈరోజు కొమరం భీమ్ గారి జయంతి సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కూర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్ణాటక మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో కర్నాటి అలుపెరుగనియోధుడు బీసీ ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

## ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు కొమురం భీమ్..




(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక) . తేదీ: 22-10-2026. ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసిన వీరుడు కొముురం భీమ్ 2901 అక్టోబర్ 22 న ఇంద్ర వెల్లిలోని సంకేపల్లి గ్రామంలో జన్మించారు.నిజాంపాలన, అటవీ ఆంక్షలకు వ్యతిరేకంగా జల్- జంగల్ - జమీన్ నినాదాలతో గిరిజనులను చైతన్య పరిచారు.జోడేఘాట్ కేంద్రంగా పోరాటం సాగిస్తూ 1940 లో వీరు మరణం పొందారు.ఆయన త్యాగానికి ప్రతీకగా స్మారక స్తూపాన్ని ఏర్పాటు చేశారు.ఆరన ఆశయాలు నేటికీ ఆదివాసుల అందిరికీ స్ఫూర్తి నిస్తున్నాయి. ఈ రోజు కొముురం భీమ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రాష్ట్రంలోనే పత్తికి రికార్డు ధర.



మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతి నిధి. తేదీ: 22-10-2026. పత్తి కొనుగోలు ప్రక్రియ గురువారం ప్రారంభమైన సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో అత్యధిక ధర రు.9,260 పలికిందని మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ కాంత్ రెడ్డి పేర్కొన్నారు.రైతులు నష్ట పోకూడదనే ఉద్దేశంతో అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నామని చెప్పారు. మార్కెట్ యార్డ్ వద్ద రోడ్డు రిపేర్ పనులు జరుగుతున్నందున, రైతులందరూ రాంపూర్ సైడ్ బై పాస్ నుంచి రావాలని సూచించారు.

## గుండె పోటుతో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మృతి.

**మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది 22-10-2026. (కుబీర్ మండల ప్రతినిధి).** నిర్మల్ జిల్లా తానూర్ మండలం కోలూర్ గ్రామానికి చెందిన ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో బీట్ ఆఫీసర్ గా పని చేస్తున్న బొంకట్వార్ లాలాజీకి బుధవారం రాత్రి సమయంలో ఒక్క సారిగా గుండె పోటు రావడంతో అక్కడిక్కడే మరణించారు.ఆయన మృతి పట్ల సహోద్యోగులు, గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు.ఆయన అంత్య క్రియలు గురువారం మధ్యాహ్నం స్వ గ్రామం కోలూర్ లో నిర్వహించారు.



## దసరా శుభాకాంక్షలు తెలిపిన రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే



**మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి అక్టోంబర్ :12** దసరా పండుగను పురస్కరించుకొని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గౌరవ శ్రీ ఎన్. రామచందర్ రావు గారిని హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరవ శ్రీ రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే గారు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరిలో నూతన ఉత్సాహాన్ని, సానుకూల ఆలోచనలను నింపాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో మ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి గారు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గారు రాజశేఖర్ రెడ్డి గారు పోచారం రాములు గారు పాలుగోన్నారు

## పండుగల సాయన్న 174వ జయంతి సందర్భంగా శంకర్పల్లిలో నివాళులు

**మన్నే వెంకటేష్ ముదిరాజ్ శంకరపల్లి మండల్ ముదిరాజ్ సంఘం ఉప అధ్యక్షులు మోకిలా డైరెక్టర్**

**చేవెళ్ల అక్టోబర్ 22 మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీపాల్.** ప్రజావీరుడు పండుగల సాయన్న ముదిరాజ్ 174వ జయంతి సందర్భంగా శంకర్పల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు సంఘ నాయకులు, సభ్యులు బయలుదేరారు. రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పండుగల సాయన్న పోరాట స్ఫూర్తిని కొనియాడి, ట్యాంక్‌బండ్ పరిసరాల్లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. శంకర్పల్లిలో జరిగిన నివాళుల కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షుడు మన్నె వెంకటేష్ ముదిరాజ్, కార్యదర్శి జంగయ్య, గండి భిక్షపతి, జోగు నరసింహ, మహారాష్ట్రపేట్ ఉపసర్పంచ్ శ్రీను, నవీన్‌తో పాటు సంఘ నాయకులు, యువత, సభ్యులు పాల్గొన్నారు.



మహాన్ న్యూస్

# కేంద్ర హోం శాఖ మాత్యులు అమిత్ షా గారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ మనం



